ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన శ్రీలక్ష్మి

బీఆర్ఎస్‌లోకి బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి

అంబర్‌పేట, అక్టోబర్ 8: నల్లకుంట డివిజన్ బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి తన అనుయాయులతో కలిసి ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు శ్రీలక్ష్మి తెలిపారు.

బీజేపీలో 20 ఏండ్లు పనిచేసినా..సముచిత స్థానం దక్కలే..

చంపాపేట, అక్టోబర్ 8: చంపాపేటకు చెందిన పాశం శ్రీశైలం 20 ఏండ్లు బీజేపీలో పనిచేసినా.. సముచిత స్థానం దక్కకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేశారు. కొంత కాలం బీజేపీ దళిత మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన ఆయనకు పార్టీలో కానీ, పార్టీ పలు విభాగాల్లో కానీ, సరైన గౌరవం దక్కలేదు. అంతేకాకుండా బీజేపీలో కుల పీడన పెరిగిపోయిందని, పార్టీ అగ్రకుల రాజకీయ ఉద్దండుల ఆక్షేపణలు, బహుజనులను రాజకీయంగా ఎదగనిచ్చే పరిస్థితి లేదని శ్రీశైలం చెప్పారు. కొంత కాలంగా బీజేపీ నిర్వహించే కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన..ఇటీవలే బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేసి..ఆ లేఖను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడికి పంపినట్లు తెలిపారు.

కార్వాన్ నియోజకవర్గం జియాగూడ డివిజన్ దుర్గానగర్‌లో భారత అభ్యుదయ పాఠశాలలో బీఆర్ఎస్ కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్రకృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్రికల నిర్వహణ శిక్షణ శిబిరాన్ని ఆదివారం డివిజన్ పరిధిలోని భారత అభ్యుదయ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ప్రభాకర్ ప్రారంభించారు. కాగా, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన సుమారు 300 నాయకులకు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం యూత్ అధ్యక్షుడు తుమ్‌కుంట అరుణ్‌కుమార్, గుడిమాల్కాపుర్ మాజీ కార్పొరేటర్ బంగారి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

-జియాగూడ, అక్టోబర్ 8

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు

మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, సమ్మేళనానికి హాజరైన వనపర్తి వాసులు

- వనపర్తిని అద్భుతంగా తీర్చిదిద్దాం
- ఐకానగా మారనున్న ఐటీ టవర్
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- హైదరాబాద్‌లోని వనపర్తి వాసులతో ఆత్మీయ సమ్మేళనం

వనపర్తి, అక్టోబర్ 8: రాష్ట్రంలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నివసిస్తున్న వనపర్తి వాసులతో కర్నన్‌షూట్‌లో ఉన్న అనంతరెడ్డి గార్డెన్స్‌లో ఆదివారం మంత్రి నిరంజన్‌రెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామలంగా మారనున్నదన్నారు. సాగునీరు, కళాశాలలు, రోడ్లవిస్తరణ వంటి పలు అభివృద్ధి పనులతో వనపర్తి రూపురేఖలు మారిపోయాయన్నారు. నూతనంగా నిర్మించేబోయే ఐటీ టవర్ వనపర్తికి మరో ఐకానిగా నిలువనున్నదన్నారు. కొత్తగా గ్యారెంటీలంటూ నాయకులు వస్తున్నారని.. వారి మాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, బీఆర్ఎస్ శక్తిదాత తరగతుల కన్వీనర్ పురుషోత్తంరెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ ఫలాలు

కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి

మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

సమ్మేళనానికి హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు

మల్కాజిగిరి, అక్టోబర్ 8: బీఆర్ఎస్‌తోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ మధురానగర్‌కాలనీ మైదానంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో సుమన్‌గౌడ్ ఆధ్వర్యంలో 150 మంది కాంగ్రెస్, బీజేపీ నేతలు మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదలు ఆర్థికంగా ఎదిగేందుకు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెల పింఛన్లు అందజేస్తున్నారన్నారు. యువత స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. దళితబంధు పథకంలో నియోజకవర్గానికి 100 మందికి చొప్పున ఒక్కొక్కరికీ రూ.10 లక్షల ఆర్థిక సాయం తో స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకంలో ఆడబిడ్డ పెండ్లి కోసం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి, బద్దం పరశురాంరెడ్డి, జేపీఏ వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసరావు, రమేశ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సుజలం..సఫలం..

బెటర్ ప్రాజెక్టుతో పుష్కలంగా మంచినీరు

- ఇప్పటికే ఫేజ్-1 కింద 193 గ్రామాలకు సమృద్ధిగా తాగునీరు
- రూ.1200 కోట్లతో ఫేజ్-2 పనులు
- నేడు 23 రిజర్వాయర్లను ప్రారంభించనున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

నెట్ వర్క్‌ను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయి రిజర్వాయర్లు అందుబాటులోకి వస్తే 6.32 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. రెండు ప్యాకేజీల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తున్నారు. ప్యాకేజీ వరకు ఏడు మండలాలు, 34 సర్వీస్ రిజర్వాయర్లు, 1571 కిలోమీటర్ల మేర పైపులైన్ నెట్‌వర్క్ పనులతో 4.36 లక్షల మందికి ప్రయోజనం జరుగుతుంది. ప్యాకేజీలో 2లో భాగంగా కొత్తగా 41 సర్వీస్ రిజర్వాయర్లు, 1293 కిలోమీటర్ల మేర పైపులైన్ నెట్‌వర్క్, ఏడు మండలాల్లోని 1.96 లక్షల మందికి లబ్ధి కలుగనున్నది.

రిజర్వాయర్లు	ప్రారంభించే ప్రజాప్రతినిధి
శ్రీనివాసనగర్, రైతుబజార్, పీర్జాదిగూడ, ద్వారకాపురి కాలనీ, ఆపిరల్ పార్కు,	మంత్రి మల్లారెడ్డి
తుక్కుగూడ	మంత్రి సబితా ఇంద్రారెడ్డి
తట్టి అన్నారం, సీఎన్ క్రికెట్ స్టేడియం, కావేరి ఫంక్షన్ హాల్, అదిబట్ల	ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
జీరంగూడ-పీజీఆర్ కాలనీ	ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
కిష్ణపూర్, అభ్యుదయ నగర్, బైరాగిగూడ, బృందావన్ కాలనీ, నాల్గింగ్, గండిపేట్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద	ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రిజర్వాయర్ ప్రాంతం	సామర్థ్యం (మిలియన్ గ్యాలన్లు)
కిష్ణపూర్	1
అభ్యుదయ నగర్	1
బైరాగి గూడ	1
బృందావన్ కాలనీ	2.50
నాల్గింగ్	1
గండిపేట ఎమ్మార్వో కార్యాలయం	2
తట్టిఅన్నారం	1
సీఎన్ఆర్ క్రికెట్ గ్రౌండ్	2
కావేరి ఫంక్షన్ హాల్	1
అదిబట్ల	0.50
తుక్కుగూడ	1
ఆపిరల్ పార్కు	1
ఆపిరల్ పార్కు-1	1
శ్రీనివాస నగర్	2
రైతు బజార్	2
పీర్జాదిగూడ	5
ద్వారకపురి కాలనీ	1
పీజీఆర్ కాలనీ-1(ఆమీన్‌పూర్)	1
పీజీఆర్ కాలనీ-2	1
జీరంగూడ	4
ద్వారకపురి కాలనీ	1
అదర్ల ఎంజీర్	2
కమ్మగూడ	5

వివిధ వార్డులకు కాలనీలకు సమృద్ధిగా నీరు

137 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ల నిర్మాణ పనులు, 2,864 కిలోమీటర్ల మేరలో ఇన్‌లెట్, అవుట్ లెట్ పైపులైన్ విస్తరణ పనులను దాదాపు పూర్తి చేశారు. ఈ మేరకు మొదటి ప్రాధాన్యతగా తీసుకున్న కాలనీల్లో పనులు పూర్తి చేసి ఇప్పటికే 60 కాలనీల ప్రజలకు సమృద్ధిగా నీటిని అందిస్తున్నారు. మరో 58 కాలనీలకు నీటి సరఫరా చేసేందుకు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగానే 23 రిజర్వాయర్లు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. నిర్మాణ దశలో ఉన్న 50 దశల వారీగా అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రాజెక్టు స్వరూపం

ఓఆర్ఆర్ ఫేజ్-2 ప్రాజెక్టును 2022లో శ్రీకారం చుట్టారు. రూ.1200కోట్ల వ్యయంతో చేపట్టగా..కొత్తగా 73 సర్వీస్ రిజర్వాయర్లు (138 మిలియన్ లీటర్ల సామర్థ్యం) 2988 కిలోమీటర్ల మేర నూతన పైపులైన్ పనులు చేపట్టారు. ఇప్పటికే 1571 కిలోమీటర్ల మేర పైపులైన్ పనులు పూర్తి చేశారు. ఇందులో 1293 కిలోమీటర్ల మేర పైపులైన్ నెట్‌వర్క్ పనులు పూర్తి చేసి 193 గ్రామాలకు సమృద్ధిగా తాగునీటిని అందిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 6.32 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. రెండు ప్యాకేజీల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తున్నారు. ప్యాకేజీ వరకు ఏడు మండలాలు, 34 సర్వీస్ రిజర్వాయర్లు, 1571 కిలోమీటర్ల మేర పైపులైన్ నెట్‌వర్క్ పనులతో 4.36 లక్షల మందికి ప్రయోజనం జరుగుతుంది. ప్యాకేజీలో 2లో భాగంగా కొత్తగా 41 సర్వీస్ రిజర్వాయర్లు, 1293 కిలోమీటర్ల మేర పైపులైన్ నెట్‌వర్క్, ఏడు మండలాల్లోని 1.96 లక్షల మందికి లబ్ధి కలుగనున్నది.

రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్థానం లేదు

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం

- రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన 600 మంది

రాంపల్లిలో భాల ర్యాలీలో విజయకేతనం చూపిస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 8: రాష్ట్రంలో ప్రతిపక్షాలకు స్థానం లేదని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయమని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖమంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. రాంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మీసాల మల్లేశ్, మాజీ వార్డు సభ్యులు కొండేటి లత నర్సింహారెడ్డి, బద్దం మహేందర్ రెడ్డి, బందెల పరమేశ్, మీసాల మల్లేశ్, మంచాల నర్సింగ్‌రావు, కొండేటి రాందెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య లతో పాటు 600 మంది బీఆర్ఎస్‌లో చేరగా, మల్లారెడ్డి వారికి గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాంపల్లి లోని పలు కాలనీలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించగా మహిళలు, నాయకులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఇంత వరకు ఒక్క అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు ఎక్కడ లేవని విమర్శించారు. పేదల కాలనీలో 58 జీఓ కింద ఇంటి పట్టాలు అందజేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. కాగా, నాగారం 2వ వార్డులోని మేదరి సంఘం సభ్యులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మేదరి సంఘం పూర్తిగా బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని మంత్రి సమక్షంలో తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, రాష్ట్ర నాయకులు చామకూర బద్రారెడ్డి, పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



వెంగళరావునగర్‌లో యువకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై..

వెంగళరావునగర్, అక్టోబర్ 8 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరికలు పెరుగుతున్నాయని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ అన్నారు. ఆదివారం వెంగళరావునగర్ డివిజన్‌లో పెద్ద సంఖ్యలో యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, వారికి ఎమ్మెల్యే మాగంటి గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతున్నదన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక భారీ ఎత్తున యువత కోసం ఉద్యోగాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారీ ఎత్తున పార్టీలో చేరికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వెంగళరావునగర్ డివిజన్‌ను అభివృద్ధిలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు, జీఓఎస్ దేవాలయం చైర్మన్ చిన్న రమేశ్, మాజీ కార్పొరేటర్ శ్యామ్‌రావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ అఫ్సాద్, నందు తదితరులు పాల్గొన్నారు.

వలస వచ్చిన వారి సంక్షేమానికి కృషి

బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి/కాప్రా అక్టోబర్ 8 : ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారికి సీఎం కేసీఆర్ అండగా ఉంటూ వారి సంక్షేమానికి కోసం కృషి చేస్తున్నారని ఉప్పల్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని అణుపురం కమ్యూనిటీ హాల్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరి అంజయ్యలతో కలిసి డివిజన్ నాయకులు, కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం, ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని పేర్కొన్నారు.కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమార్ స్వామి, నాయకులు బేతా బాల్‌రాజు, కందుల లక్ష్మీనారాయణ, శోభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు....

చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీఎం కుమార్ (బుచ్చి), ఆయన మిత్ర బృందం బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

అవమానిస్తున్నారు.. ఆహ్వానిస్తున్నారు..

- కమలానికి వివాదాస్పద వ్యక్తులే దిక్కు..
- తొలుత పార్టీలోకి రమ్మని.. ఆ తర్వాత నిరాకరణ
- మళ్లీ అదే వ్యక్తులకు కండువా కప్పి ఆహ్వానం
- గ్రేటర్‌లో బీజేపీ వివాదాస్పద పొలిటికల్ గేమ్
- కొత్త వారు పార్టీలోకి రావాలంటేనే జంకుతున్న వైనం

> కమలం పార్టీ రాజకీయ క్రీడలో కొత్తవారికి చేదు అనుభవం ఎదురవుతున్నది. ఆ పార్టీపై గంపెడు ఆశలతో కాషాయం కండువా కప్పుకోవడానికి ఊరిక్షులన వారందరికీ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఘోర పరాభవం ఎదురవుతున్నది. తొలుత పార్టీలోకి రమ్మని పిలిచి.. తీరా నిర్ణయించి.. ఏర్పాట్లు చేసుకున్నాక తీరా సమయానికి బీజేపీ అగ్రనాయకులు మ్యాండేట్చి.. ఆ నాయకులను తోకర్లుగా పరగతిస్తున్నారు. అలా అవమానించాక కొన్ని రోజుల తర్వాత మళ్లీ వద్దనుకున్న వారినే పార్టీలోకి ఆహ్వనించి.. బీజేపీ అగ్ర నాయకులు కండువా కప్పి విక్షత అనందం పొందుతున్నారు. ఈ పరిణామాలతో కమలం పార్టీలోకి కొత్తగా ఎవరైన రావాలనుకునే వారు సైతం వెనకడుగు వేస్తున్నారు.
>
> -సిటీబ్యూరో, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ)

తూతూ మంత్రంగా..

ఇటీవల మాజీ మంత్రి కృష్ణ యాదవ్, చికోటి ప్రవీణ్ కుమార్‌తో పాటు మరొకరికి బీజేపీ నుంచి చేరు అనుభవమే ఎదురైంది. బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ మాజీ మంత్రి కృష్ణ యాదవ్‌ను పార్టీలోకి తీసుకురావడానికి అంతా సిద్ధం చేశారు. చేరక తేదీని ఖరారు చేశారు. అందుకు సంబంధించి కృష్ణ యాదవ్ తన అనుచరులు, కార్యకర్తలను సిద్ధం చేసుకుని పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు. తీరా సీన్ కట్ చేస్తే..ఆయన రాకకు అప్పుట్లో బ్రేకులు పడ్డాయి. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పార్టీ కార్యాలయంలో అందుబాటులోనే ఉండాల్సి ఉండగా, అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో కృష్ణ యాదవ్ పరిస్థితి వివాదాస్పదమైంది. ఈ వ్యవహారం ఈటల వర్సెస్ కిషన్‌రెడ్డిగా మారింది. ఇప్పుడు మళ్లీ కృష్ణ యాదవ్‌ను పార్టీలోకి ఆహ్వానించి తూతూ మంత్రంగా చేర్పుకున్నారు. మరో నాయకుడు చికోటి ప్రవీణ్ కుమార్‌ను పార్టీలోకి పిలిచి కృష్ణయాదవ్ కంటే రెట్టింపు స్థాయిలో అవమానించారు. ర్యాలీగా బయలుదేరి దప్పుచప్పుళ్లతో కాన్వాయ్‌గా వచ్చిన చికోటికి పార్టీ కార్యాలయంలో కండువా కప్పే నాథుడే కరువై కనీసం పలకరింపైనా దండో ఆయన అక్కడి నుంచి మెనుతిరిగి వెళ్లాల్సి వచ్చింది. ఈ వ్యవహారం కిషన్‌రెడ్డి వర్సెస్ బండి సంజయ్‌గా మారింది. కాగా, చికోటి ప్రవీణ్ డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరడం విశేషం. ఎటువంటి అంగ ఆర్థాటం లేకుండా హోంషో యినట్టుగా ఈ కార్యక్రమం ముగిసింది. అంతే కాదు బీజేపీ అగ్ర నాయకులు కిషన్‌రెడ్డి లేకపోవడం తెలిసిన విషయమైనా.. మిగిలిన నాయకులు బండి సంజయ్, ఈటల రాజేందర్ కూడా హాజరు కాలేదు. చాలా మంది నాయకులకు ఇంాంటి అవమానాలే ఎదురయ్యాయని ఆ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు. ఆగ్రనాయకుల వ్యవహారంతో కొత్త వారు ఇక కమలంలో చేరడం అంటూ ఉండదని చెబుతున్నారు.

ఓటమి భయంతోనే..

బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం ముందు ఏ పార్టీ నిలవలేనే విషయాన్ని గ్రహించిన కమలం పెద్దలు..ఆ పార్టీలోకి వచ్చే వారిపై పెద్దగా ఆశలు పెట్టుకోవడం లేదు. అందుకే ఆ పార్టీ నాయకులు చేరికలను పట్టించుకోవడం లేదని సమాచారం. గ్రేటర్‌లో రెండు, మూడు చోట్ల గెలవడమే కష్టంగా భావిస్తున్న ఆ పార్టీ వివాదాస్పద వ్యక్తులను పార్టీలోకి ఆహ్వానించి.. ఉన్న డిపాజిట్లు కోల్పోకూడదని ఓ వర్గం భావిస్తున్నట్లు తెలిసింది. ఇదే క్రమంలో మరో వర్గం పార్టీలోకి వచ్చేవారు ఎలాంటి వారైనా చేర్పుకోవాల్సిందేనని చెబుతున్నది. ఇక చేరిక కమిటీ ఉండి.. ఏం లాభం అంటూ కిషన్ రెడ్డిపై ఒత్తిడి తీసుకొస్తుండటంతో ఆయన గతంలో తాను వద్దను కున్న వారిని సైతం పార్టీలోకి ఆహ్వానించేందుకు సిద్ధపడుతున్నట్లు తెలిసింది.